బీఆర్‌ఎస్‌తోనే దళితుల అభివృద్ధి

నెహ్రూసెంటర్: దళితుల అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ్ర ఎల్లయ్య అన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ టీఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ జిల్లా కేంద్రంలో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్, ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి, ఇల్లందు అభ్యర్థి హరిప్రియ, డోర్నకల్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్, పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ టీఎస్ కృషి చేస్తుందని తెలిపారు. పులి శ్రీను, ముప్పు గుట్టయ్య, సీహెచ్ రాధా, సూరారపు సురేష్, మల్లెపాక ఐలయ్య, జీవన్, సంధ్య, సుగుణ, ఎలేందర్, వీరన్న, వల్లెపు సాంబయ్య, బాబు పాల్గొన్నారు.

పోలింగ్ స్లిప్పుల పంపిణీ

డోర్నకల్: తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వివిధ గ్రామాలకు పోలింగ్ చీటీలను పంపిణీ చేశారు. ఓటర్ల పేరుతోపాటు వారి వివరాలతో ముద్రించిన పోలింగ్ చీటీలతోపాటు ఓటరు గైడ్ పేరుతో ముద్రించిన బుక్‌లెట్, ప్రధాన ఎన్నికల అధికారి పేరుతో ముద్రించిన కరపత్రాలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌ఓలకు డీటీ జర్పుల వీరన్న పంపిణీ చేశారు. పోలింగ్ చీటీపై ఓటరు ఫొటో మినహా మిగతా వివరాలను ముద్రించారు.

ఉద్యోగులకు బదిలీ సహజం

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని ఎంఈఓ పూల్‌చంద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కంకరబోర్డు ప్రభుత్వం బాలుర పాఠశాలలో నూతనంగా చేరిన, బదిలీపై వెళ్లిన కాంప్లెక్స్‌లోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పూల్‌చంద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేశారన్నారు. మాలోతు కోటియా నాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్య నేర్చుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: బాలికలు, మహిళలు ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవాలని షీ టీం ఎస్సై సునంద అన్నారు. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సునంద మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వేధింపులు, సైబర్ క్రైమ్‌కు గురైతే సైబర్ సెక్యూరిటీ సేవలు 1930, షీ టీమ్ వాట్సాప్ నంబర్ 87126 56935, 79011 42009కి తెలియజేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, శ్రీపాల్‌రెడ్డి, కృష్ణ ప్రసాద్, ఏఎస్సై ఆనందం, అరుణ, పార్వతి, ఊర్మిళ, రమేష్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి

పెద్దవంగర: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఏపీఎం రమణాచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ, తొర్రూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

కాంగ్రెస్‌తోనే కేసీఆర్ పాలన అంతం



నెల్లికుదురు: బ్రాహ్మణకొత్తపల్లిలో మురళీ నాయక్‌కు స్వాగతం..



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న భూక్యా ఉమ

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్

నెల్లికుదురు: కేసీఆర్ పాలన అంతం కావాలంటే కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీ నాయక్ ఓటర్లను కోరారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి, పార్వతమ్మగూడెం, దుర్గా భవాని తండా, రావిరాల, మధనతుర్తి తదితర గ్రామాల్లో గురువారం స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, తొర్రూర్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి కొంత మందితో కలసి బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తాం

మహబూబాబాద్ రూరల్ : ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్యా మురళీనాయక్ హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ భూక్యా ఉమ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పత్తిపాక, మంగలి కాలనీ, బాబు నాయక్ తండా, సాంక్రియా తండా, పలు వార్డుల్లో ఉమ ప్రచారం నిర్వహించారు. అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజయ్య, సీపీఐ నేత జ్ఞానేశ్వర్, తదితరులు ల్గొన్నారు.



దంతాలపల్లి: మురళీనాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

కాంగ్రెస్ గూటికి మాజీ సర్పంచ్

దంతాలపల్లి: మండలం బొడ్లాడ గ్రామ మాజీ సర్పంచ్ జలగం నరేందర్‌తోపాటు వార్డు సభ్యులు, పలువురు బీఆర్‌ఎస్ నాయకులు గురువారం మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బొడ్లాడ గ్రామానికి వచ్చిన మురళీనాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని రామవరం మలిదశ ఉద్యమ నాయకుడు, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మార్త శ్రీనుతోపాటు వార్డు సభ్యులు చంటి దేవేందర్, మార్త రాము, దుండి నరేష్, దుంటి హేమలత, రజితతోపాటు 60 కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీ డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామచంద్ర నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆదరించండి

- ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క

మంగపేట: తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి చేతి గుర్తుకు ఓటేయ్యాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. మండలంలోని నర్సింహాసాగర్, జబ్బోనిగూడెం, శనిగకుంట, మల్లూరు, చుంచుపల్లి, రమణక్కపేట, రాజుపేట, రామచంద్రునిపేట తదితర గ్రామాల్లో సీతక్క గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్కకు ఆయా గ్రామాల్లో మహిళా ఓటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి మహిళ రాష్ట్రం నలుమూలల ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మిడతల దండుగా గ్రామాలకు వచ్చి ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్నారన్నారు. రెండు దఫాలుగా తనకు ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం కల్పించారన్నారు. ప్రభుత్వం అధికారంలో లేనప్పటికీ ప్రజలు కుటుంబ సభ్యులుగా భావించి ప్రజా సమస్యలపై పోరాటం చేశానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, వల్లెపల్లి శివప్రసాద్, గుమ్మడి సోమయ్య, చౌళం వెంకటేశ్వర్లు, పల్లికొండ యాదగిరి, చందర్లపాటి శ్రీనివాస్, పోట్రు సమ్మయ్య పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న సీతక్క

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని చల్వాయి, సోమలగడ్డ, పస్రా, కర్లపల్లి, దుంపెల్లిగూడెం, కోటగడ్డ, ముత్తాపూర్, మొద్దులగూడెం, బాలాజీ నగర్, గాంధీ నగర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ హాజరై మట్లాడుతూ.. హస్తం గుర్తుకు ఓటేసి సీతక్కను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి, చాపల ఉమాదేవి, క్లస్టర్ ఇన్‌చార్జ్ తేళ్ల హరిప్రసాద్, ఏడుకొండలు, జంపాల చంద్రశేఖర్, కణతల నాగేందర్, పన్నాల ఎల్లారెడ్డి, పులుగుజ్జు వెంకన్న, వెల్పుగొండ ప్రకాశ్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి

నెల్లికుదురు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన పెంచుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు.

నిర్భయంగా ఓటు వేయాలి

పెద్దవంగర: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి, బొమ్మకల్లు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాల కవాతు ఎస్సై రాజు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఏఎస్సై కుమారస్వామి, హెడ్‌కానిస్టేబుల్ బాలాజీ, కొయ్యడ సురేష్, హీర్యా నాయక్, లావణ్య, అనిత పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ

గూడూరు: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఓటు హక్కు వినియోగంపై ముగ్గుల పోటీ ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో సెర్ప్ ఉద్యోగులు, గ్రామ పంచాయతీ మహిళా కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐసీడీఎస్ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఇందులో మండలంలోని జగన్నాయకుల గూడెం అంగన్‌వాడీ టీచర్ భారతి ఓటు హక్కు వినియోగంపై వేసిన ముగ్గుకు ప్రథమ బహుమతి అందించారు. ఎంపీడీఓ రోజారాణి, తహసీల్దార్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నెల్లికుదురు: స్థానిక ఆదర్శ పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్టడీ మెటీరియల్స్ అందించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ఫౌండేషన్ మూడావత్ మోహన్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నేషనల్ మేనేజర్ బానోతు నరేష్ పాల్గొన్నారు.

సేవ చేయడం అదృష్టం

మహబూబాబాద్ రూరల్ : తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో అయినవోలు ఉపేందర్ స్మారకార్థం వేమునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య గురువారం విద్యార్థులకు కావాల్సిన సామాగ్రి పంపిణీ చేశారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

మహబూబాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు కొడారి నాగేందర్ రావు ఆధ్వర్యంలో లక్ష్మీపురం (బ్రాహ్మణపల్లి) జిల్లెల్లగూడెం ఎంపీపీఎస్ విద్యార్థులకు పుస్తకాలు, మెటీరియల్ గురువారం అందజేశారు.

ప్రజా సంక్షేమానికి బీఆర్‌ఎస్ పెద్దపీట



గూడూరు: ఆదివాసీ డోలు వాయిస్తూ సందడి చేస్తున్న శంకర్‌నాయక్



మహబూబాబాద్: శంకర్‌నాయక్‌కు ఓటు వేయాలని కోరుతున్న సత్యవతి

- మంత్రి సత్యవతిరాథోడ్
- ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్

గూడూరు: ఏ రాష్ట్రంలోని లేని విధంగా తెలంగాణలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు, ఏజెన్సీ మానుకోట జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ మానుకోట అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్‌కు దక్కిందని గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మండలంలోని బొద్దుగొండ, కొల్లాపురం, ఎర్రకుంటతండా, సురేష్‌నగర్, మట్టివాడ, శ్రీహనుమాన్‌తండా, ఊట్ల గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొద్దుగొండలో సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ప్రజలు ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్‌కు ఘన స్వాగతం పలికారు. మట్టివాడకు మంత్రి సత్యవతిరాథోడ్ హాజరు కాగా, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఖాసీం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ.. కేసీఆర్ పాలన జరిగిన అభివృద్ధి ప్రతిపక్ష కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు కనిపించకపోవడం దారుణమన్నారు. అభివృద్ధిని చూసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ ప్రజలను అభ్యర్థించారు.

అధిక మెజార్టీతో గెలిపించాలి

మహబూబాబాద్: మానుకోట నుంచి శంకర్‌నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి సత్యవతి రాథోడ్ ఓటర్లను కోరారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో గురువారం మంత్రి సత్యవతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు దళిత సంఘాల మద్దతు

నెహ్రూసెంటర్: దళితుల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ పార్టీ పని చేస్తుందని, బీఆర్‌ఎస్ మహబూబాబాద్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌కు దళిత, సామాజిక సంఘాల మద్దతు ఉంటుందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి దర్శనం రామకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మాదిగ హక్కుల దండోరా, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, హోలియ దాసరి సంఘం, బైండ్ల హక్కుల సంఘం, దళిత సంఘాల సమావేశం గురువారం నిర్వహించారు. బొల్లం శ్రీనివాస్, వెంకటేశ్, శ్రీనివాస్, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, జవాజీ నవీన్, బాలకృష్ణ, రఘు, ఎలేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ కంపెనీ ఏర్పాటుకు కృషి

- బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి నాగజ్యోతి

గోవిందరావుపేట: యువతకు ఉపాధి కల్పించేందుకు నియోజకవర్గంలో ఐటీ కంపెనీ ఏర్పాటుకు కృషి చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలంలోని ఫ్రూట్‌ఫారం, సోమలగడ్డ, రంగాపూర్, బాలాజీనగర్, చంద్రుతండా, పాపయ్యపల్లి, గాంధీనగర్, కోటగడ్డ, రాఘవపట్నం, ఇప్పలగడ్డ, మొద్దులగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. జిల్లాలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. 20 ఏళ్లుగా ఈ ప్రాంతానికి సీతక్క చేసింది ఏమి లేదని, సోషల్ మీడియాలో గొత్తికోయిల జీవన స్థితిగతులు వివరిస్తూ ప్రచారం చేస్తూ వివిధ సంస్థల నుంచి సీతక్క నిధులు పొందినట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు, మండల అధ్యక్షుడు సూరపనేని సాయికుమార్ పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మన్న ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



ప్రచారంలో భాగంగా బతుకమ్మతో నాగజ్యోతి

జిల్లా సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, మండల ఉపాధ్యక్షుడు బక్కయ్య, సూర్యరావు, వెంకటయ్య, చిన్నమల్లయ్య, పోలయ్య ,సమ్మయ్య, పోషయ్య తదితరులు పాల్గొన్నారు

ములుగు రూరల్: బడే నాగజ్యోతిని గెలిపించాలని దివంగత జెడ్పీచైర్మన్ జగదీష్ భార్య రమ్య, కుమారుడు సత్య కోరారు. ములుగు మండలంలోని మల్లంపల్లిలో రెడ్కో చైర్మన్ వై సతీష్‌రెడ్డి బీఆర్‌ఎస్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించగా వారు మద్దతుగా హాజరయ్యారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో బరిలో నిలిచిన నాగజ్యోతి గెలుపును ఖాయం చేసేలా ప్రజలు మద్దతు పలకాలని జగదీష్ భార్య రమ్య భావోద్వేగానికి లోనుకాగా, సతీష్‌రెడ్డి, నాయకులు ఓదార్చారు. రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ మల్లంపల్లి ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలబడాల్సిన సమయం ఆసన్నం అయ్యిందని అన్నారు.



మల్లంపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్మన్ జగదీష్ కుటుంబ సభ్యులు

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

ఎస్ఎస్‌తాడ్వాయి: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అన్నారు. గురువారం మండలంలోని మేడారం, రెడ్డిగూడెం గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ వాణిశ్రీ, సర్పంచ్ చిడం బాబురావు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రంలోని తాడ్వాయి ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీల్లో ఏటూనాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య ఇంటింటి ప్రచారం చేశారు.

అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి



దేవరుప్పుల: కోలుకొండలో నృత్యం చేస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు



పాలకుర్తి: మాట్లాడుతున్న దయాకర్‌రావు

- బీఆర్‌ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు

దేవరుప్పుల: ఆరు దశాబ్దాల్లో జరుగని అభివృద్ధిని కేసీఆర్ సారథ్యంలో పదేళ్లలో నియోజకవర్గాన్ని సమగ్రాభివృద్ధి చేశానని, నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి, బీఆర్‌ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని నల్లకుంట, చిప్పరాళ్లబండ, పడమటితండా, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లె, చిన్నమడూరు, బంజరలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రదర్శనలతో ఘనస్వాగతం పలుకగా ఇంటింటా ప్రచారం చేసి మాట్లాడారు. తాగు, సాగునీటి కల్పన, విద్య, ఆరోగ్య విభాగాలతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు 90 శాతం పనులు పూర్తి చేశానని, మరోసారి అవకాశం ఇస్తే కాస్త పదిశాతం పనులు పూర్తిచేసి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన ధ్యేయంగా పనిచేస్తామన్నారు. తాను పాలకుర్తిలో ఎమ్మెల్యేగా కొనసాగిన తరుణంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో గత పాలకులతో బేరీజు వేసుకొని ప్రజల భవిష్యత్ నిర్దేశించే ఈ ఎన్నికలపై ప్రజలు ప్రతిపక్షాల కల్లిబొల్లి మాటలకు బోల్తాపడకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. పలు గ్రామాల్లో పలు పార్టీల నుంచి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. రేలారే గంగవ్వ, కనకమ్మలతో గులాబీ జెండాలే అనేపాటకు నృత్యం చేస్తూ ప్రజల్ని మమేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్, రవి, మండల సమన్వయకర్తలు పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేషమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్‌సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్,బాలు, ఠాణిసింగ్, ఎల్లేష్, యాకయ్య, ఎల్లయ్య, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించే బాధ్యత నాదే..

పాలకుర్తి: నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే బాధ్యత తీసుకున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తిలో నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో గురువారం దయాకర్‌రావు మాట్లాడారు. ఒక వైపు ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తూనే, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని ఉద్యోగాలు కల్పించామని అన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. అన్ని రకాల ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషాదేవి మాట్లాడుతూ తమకు వచ్చిన ఈ అవకాశంతో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గం నుంచి సుమారు 2 వేల మంది పాల్గొన్నారు.



ఎర్రబెల్లి ప్రచారంలో పాల్గొన్న మహిళలు

మాయమాటలు నమ్మొద్దు

పెద్దవంగర: కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ఓటేసి మోసపోవద్దని పాలకుర్తి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన టీడీపీ పెద్దవంగర మండల పార్టీ అధ్యక్షుడు బైన భిక్షపతి గురువారం మంత్రి దయాకర్‌రావు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని, పాలకుర్తిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని తెలిపారు. అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ పార్టీకి పాలకుర్తి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దుంపల సమ్మయ్య, బొమ్మెర బోయిన రాజు, వేణు సాగర్, పాల్గొన్నారు.



రాయిపర్తి: బీఆర్‌ఎస్‌లో చేరిన పెర్కవేడు వడ్డెర కులస్తులతో మంత్రి దయాకర్‌రావు

కంటికి రెప్పలా కాపాడుకుంటా..

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన వడ్డెర కులస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరి, మళ్లీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. సుమారు 15 మంది వడ్డెర కులస్తులు వల్లెపు మహేందర్ ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో చేరగా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నాల తారశ్రీరాజబాబు, ఎంపీటీసీ బండి అనూషరాజబాబు, గ్రామపార్టీ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్నెపు వెంకన్న, అన్నెపు ప్రభాకర్, నాకబోయిన సుధాకర్, బాషబోయిన అశోక్‌లు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి బీఆర్‌ఎస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పూస మధు, సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, ఉపసర్పంచ్ గుడి యుగేంధర్‌రెడ్డి, మైబురెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన వసతులు

డోర్నకల్: పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ తెలిపారు. స్థానిక ఎస్సీబీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రంలో అసెంబ్లీ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న వసతులను గురువారం పరిశీలించారు.

సంగీత కళామందిరం ప్రారంభం

కేసముద్రం: ఇనుగుర్తిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సంగీత కళా మందిరాన్ని తహసీల్దార్ సూర్యనారాయణ గురువారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ భాగ్యం, వైస్ ప్రిన్సిపాల్ వెంకయ్య, స్వప్న పాల్గొన్నారు.

ప్రజాసేవలో భాగస్వాములు కావాలి

తొర్రూరు రూరల్: ప్రజాసేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీఓ సింగారావు కుమార్ అన్నారు. గురువారం మండలంలోని అమ్మాపురం గ్రామ పంచాయతీ కార్మికులకు మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ గౌరవ సలహాదారుడు కొత్త వెంకట్‌రెడ్డి సహకారంతో ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు.

దాతలకు సన్మానం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీసాయి మందిరంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు గురువారం ఘనంగా సన్మానం చేశారు. బెంగుళూరుకు చెందిన బీరవెల్లి రవిశంకర్, లక్ష్మీప్రసన్న, లక్ష్మీఆరాధ్య అన్నదానానికి సహకరించటంతో పాటుగా సాయినాథుడికి వెండి పంచ హారతిని బహూకరించారు. కుంచారపు నారాయణమూర్తి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతలను అభినందించారు.

మహాఅన్నదానం ప్రారంభం

కేసముద్రం: మండల కేంద్రంలోని శ్రీధర్మశాస్తదేవాలయంలో గురువారం మహాఅన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటిరోజు కేసముద్రం మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు దంపతులు, రుద్రశ్రీకాంత్ దంపతులు దాతలుగా వ్యవహరించారు. డిసెంబర్ 27వరకు జరిగే మండల కాలపూజ మహోత్సవాల సందర్భంగా శబరిమల తరహాలో కుడిఎట్టం ధ్వజారోహణం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

కాపుసారా స్థావరంపై దాడి

గార్ల: మండలంలోని చిన్నకిష్టాపురం పంచాయతీ మంగళితండాకు చెందిన బానోత్ వీరన్న ఇంటిపై దాడి చేసి 10 లీటర్ల కాపుసారా, 400 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బానోత్ వెంకన్న గురువారం తెలిపారు. కేసు నమోదు చేసి వీరన్నను తహసీల్దార్ స్వాతిబిందు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

మద్యం స్వాధీనం

డోర్నకల్: మండలంలోని తొడేళ్లగూడెంలోని బెల్టు షాపులో గురువారం డోర్నకల్ పోలీసులు మద్యం సీసాలను పట్టుకున్నారు. తొడేళ్లగూడెంకు చెందిన పగడాల కల్యాణి ఇంట్లో ఎస్సై ఝాన్సీ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించి రూ.12,870 విలువైన బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

పార్టీలు మార్చేవారిని ఓడించండి

గార్ల: పూటకో పార్టీ, రోజుకో జెండా మార్చే ఎమ్మెల్యే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సక్రు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కాంగ్రెస్‌లో చేరిన పీఏసీఎస్ చైర్మన్

గూడూరు: మండలంలోని బొల్లెపల్లికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డితోపాటు బీఆర్‌ఎస్‌కు చెందిన 200 కుటుంబాలు, గూడూరుకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.